సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

# ప్రజల అస్త్రం

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 282 పేజీలు: 8 సోమవారం 24 -2-2025 వెల: 5/రూ -



## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606


# నేటి నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

- మూడు వారాలు అసెంబ్లీ నిర్వహించే యోచన
- తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం
- 28న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి
- భద్రత పేరుతో ఆంక్షలు పెంచిన ప్రభుత్వం
- కూటమి నేతలు మినహా ఇతరులకు పరిమితంగా పాసులు




అమరావతి: శాసనసభ బడ్జెట్ సమువేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10 గంటలకు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభమవుతాయి. అనంతరం సభ వాయిదా పడనుంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన జరిగే బీఏసీ సమావేశంలో సభను ఎన్ని రోజులు నిర్వహించాలి? ప్రవేశ పెట్టాల్సిన బిల్లులు, చర్చించాల్సిన అంశాలు, తీర్మానాలను నిర్ణయిస్తారు. ప్రాథమికంగా మూడు వారాలపాటు సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. 25వ తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 26, 27వ తేదీల్లో సభకు సెలవు ఇవ్వనున్నారు. 28వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శాసన సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దానికి ముందు

- మిగతా 2వ పేజీలో




# దాయాదిపై విరాట్ విజయం

- 'చాంపియన్స్' పోరులో భారత్ ఘన విజయం
- 6 వికెట్లతో పాకిస్తాన్ చిత్తు
- విరాట్ కోహ్లి అజేయ సెంచరీ
- దాదాపు సెమీస్ చేరిన టీమిండియా

2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి సీఎం

- యాదగిరీశుడికి స్వర్ణ గోపుర శోభ
- 50.5 అడుగుల ఎత్తైన పంచతల గోపుర తాపడానికి.. 68కిలోల పసిడి వినియోగం
- సీఎం రేవంత్ దంపతుల ప్రత్యేక పూజలు
- 5 రోజులుగా గుట్ట పై జపాలు, పారాయణలు
- హోమాలతో ఉత్సాహపూరిత వాతావరణం
- ఆదివారం దివ్య విమాన రాజగోపురానికి మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం
- సీఎం పర్యటనకు దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్, మంత్రుల గైర్హాజరుపై చర్చ
- నేడు నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లో రేవంత్ పర్యటన



భువనగిరి : భక్తుల కొంగుబంగారమై యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బంగారు గోపుర ఆవిష్కరణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ అమృత ఘడియల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భక్తజనకోటికి స్వర్ణమయ దివ్య విమాన రాజగోపురం దర్శనమిచ్చింది. ఐదురోజులుగా జపతపాదులు, హోమాలు, పారాయణలు, వేదమంత్ర పఠనంతో గుట్టపై నెలకొన్న ఉత్సవపూరిత వాతావరణం.. ఆదివారం మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంతో పతాకస్థాయికి చేరింది. ఈ వేడుకల్లో భాగంగా యాగశాలలో నిర్వహించిన మహాపూర్ణాహుతిలో సీఎం రేవంత్ రెడ్డి

- మిగతా 2వ పేజీలో



# పార్టీ సభ్యులు చర్చల్లో చురుగ్గా పాల్గొనాలి

**సభలో మాట్లాడే భాష హుందాగా ఉండాలి**

**జనసేన ఎమ్మెల్యేలకు పవన్ దిశానిర్దేశం**

అమరావతి: అసెంబ్లీ సమావేశాల్లో జనసేన సామాన్యుడి గొంతుగా ఉండాలని ఆ పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజా సమస్యలతో పాటు వారి ఆకాంక్షలను చట్టసభలో వినిపించేలా పార్టీ సభ్యులు చర్చల్లో పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన శాసనసభాపక్ష సమావేశం జరిగింది. పవన్ మాట్లాడుతూ శాసనసభ సంప్రదాయాలు, మర్యాదను

- మిగతా 2వ పేజీలో



# పాలకులే మారారు..పాలన కాదు

అప్పులు, దోపిడీలో కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ ఇద్దరే

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ ఓటమి ఖాయం: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

2లో

# హిందువులపై దాడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాను విమర్శిస్తున్న ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. బానిస మనస్తత్వం ఉన్నవారు హిందూమత విశ్వాసాలపై అదే పనిగా దాడిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓ వర్గం నేతలు హిందూమతాన్ని అవహేళన చేస్తున్నారని, విదేశాల దన్నుతో దేశాన్ని బలహీనపరచాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు. మహాకుంభమేళా నిర్వహణ ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఇది భావి తరాలకు ఐక్యతాచిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. 'హిందూ విశ్వాసాన్ని ద్వేషించేవారు శతాబ్దాలుగా అక్కడక్కడా ఉంటూనే ఉన్నారు. వీరికి మద్దతివ్వడం ద్వారా విదేశీ శక్తులు కూడా మన దేశాన్ని, మతాన్ని బలహీనపరచాలని చూస్తున్నాయి. సమాజాన్ని విభజించి ఐక్యతను బద్దలు కొట్టడమే వారి ఎజెండా' అని మోదీ విమర్శించారు. కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై మమత, అఖిలేశ్, ఖర్గే విమర్శలు చేసిన నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మహాకుంభమేళాను విజయవంతం చేయడంలో పారిశుద్ధ కార్మికులు, పోలీసుల కృషి ఎనలేనిదన్నారు. వేల మంది వైద్యులు, వలంటీర్లు అంకిత భావంతో, సేవాస్ఫూర్తితో పనిచేస్తున్నారని కొనియాడారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' కోసం ఎల్లప్పుడూ తాను పనిచేస్తానని.. దీనికి 'సబ్ కా ఇలాజ్(చికిత్స), సబ్‌కా ఆరోగ్య'ను జోడిస్తున్నానని చెప్పారు.



# సొరంగంలో ఆశలు గల్లంతు!

- ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి 40 గంటలు దాటినా తెలియని కార్మికుల జాడ
- సొరంగం లోపలికి మూడు బృందాలుగా వెళ్లిన సహాయక సిబ్బంది
- అక్కడి భీతావహ పరిస్థితి చూసి ఆశలు వదిలేసుకున్న యంత్రాంగం

నాగర్‌కర్నూల్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్‌ఎల్‌బీసీ) తొలి సొరంగం పైకప్పు కుప్పకూలడంతో గల్లంతైన 8 మంది కార్మికుల ఆచూకీ తెలియరాలేదు. కార్మికులను బయటికి తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ సహాయక బృందాలు ఆదివారం రోజంతా చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. ప్రమాదం జరిగి 40 గంటలైనా కార్మికుల జాడగానీ, వారి యోగక్షేమాలుగానీ తెలియకపోవడంతో... వారు సురక్షితంగా బయటపడే అవకాశం తక్కువనే చర్చ జరుగుతోంది. ఆదివారం ఎన్డీఆర్ఎఫ్, ఇతర రెస్క్యూ బృందాలతో కలిసి లోకో ట్రైన్ ద్వారా సొరంగం లోపలికి వెళ్లి.. సుమారు

- మిగతా 2వ పేజీలో



ప్రజల అస్త్రం

సోమవారం
24 -2-2025

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి సీఎం

(మొదటి పేజీ తరువాయి)

దంపతులు భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు. అసలు ఘట్టమైన స్వామివారి స్వర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం.. వానమామలై మఠం 31వ మధుర కవి పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మొదలైంది. జీయర్ అనుమతితో ఆలయ ప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులు మహాకుంభ కలశాన్ని శిరసున దాల్చి ఐదు అంతస్తుల ఎత్తున ఉన్న స్వర్ణ గోపురం వరకూ సుమారు 126 మెట్లెక్కారు. సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు క్రతువులో పాల్గొని స్వామివారి స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. 50.5 అడుగుల ఎత్తు, 10.759 చదరపు అడుగుల వైశాల్యంలో ఉన్న విమాన గోపురానికి స్వర్ణతాపడం చేసేందుకు..68 కిలోల బంగారాన్ని వినియోగించారు. ఉదయం 11.09 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట పట్టణంలో వైకుంఠద్వారం వద్దకు.. అక్కడి నుంచి ఘాట్ రోడ్డు వెంట కొండపైన అతిథిగృహానికి చేరుకున్నారు. అక్కడ సంప్రదాయ దుస్తులు ధరించి లిఫ్ట్ ద్వారా తిరువీధిలోకి చేరుకుని యాగశాలను సందర్శించి మహాపూర్ణాహుతిలో పాల్గొన్నారు. 14 నదుల నుంచి సేకరించిన నదీ జలాలతో కూడిన కలశంతో ఉత్తర రాజగోపురం నుంచి దక్షిణ తిరువీధిలో ఏర్పాటు చేసిన మెట్లదారి నుంచి స్వర్ణ గోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మెట్లెక్కి.. పూలతో అల్లిన తాడు సహాయంతో.. స్వర్ణ దివ్య విమాన (గాలి) గోపురాన్ని సీఎం 11.54 గంటలకు ఆవిష్కరించారు. అనంతరం సుదర్శన చక్రానికి నదీ జలాలతో మహాకుంభాభిషేక సంప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే అక్కడినుంచి త్రితల గోపురం ద్వారా ఆలయంలోకి ప్రవేశించారు. మెట్ల మార్గంలోని ఆంజనేయస్వామి, గండభేరుండ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు సీఎంకు పూర్ణకుంభ స్వాగతం పలకగా.. గర్భాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలోని స్వయంభువులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు శేష వస్త్రాన్ని కప్పి ఆశీర్వచనం చేయగా.. ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటం, స్వర్ణ గోపుర జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. సీఎం వెంట ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, బాలునాయక్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. కానీ.. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి నల్లగొండ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ ఎన్. శ్రీధర్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం పర్యటనకు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి చరమూర్తులు కొలువైన ఉప ఆలయంలో ఆదివారం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనంతో మహాశివరాత్రి మహోత్సవాలకు శాస్త్రోక్తంగా శ్రీకారం పలికారు.గుట్టపై సీఎం ఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు హంగామా చేస్తూ భద్రత సిబ్బందితో రెండు చోట్ల గొడవకు దిగారు.

# మా జీవితాలతో చెలగాటం.. వాయిదాపై వంచన

అమరావతి: అర్ధరాత్రి వరకు ఆందోళనలు.. అడ్డగింతలు.. అరెస్టులు.. తరలింపులు.. తీవ్ర ఉత్కంఠ మధ్య ప్రభుత్వం ఏపీపీఎస్సీ గ్రూప్%-%2 మెయిన్స్ పరీక్ష నిర్వహించి తమ జీవితాలతో ఆడుకుందని రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు తమను నమ్మించి నిండా ముంచారని, తమ జీవితాలతో చెలగాటం ఆడారని నిప్పులు చెరిగారు. ప్రభుత్వ తీరుతో తీవ్ర మనస్థాపానికి గురయ్యామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ఇంత గందరగోళం సృష్టించిందని, ఇంత టెన్షన్ ఎప్పుడూ పడలేదని ధ్వజమెత్తారు. రోస్టర్ విధానంలో తప్పులున్నాయని తొలుత చెప్పిందే టీడీపీ అని, అలాంటప్పుడు అది సరిచేయకుండా ఎలా పరీక్ష నిర్వహిస్తారని నిలదీశారు. పరీక్ష వాయిదా వేయడం వల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరి వల్లే తమ సమయం వృథా అయిందని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే దోబూచులాట మధ్య పరీక్ష నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం పరీక్ష ఉందనగా, శుక్రవారం రాత్రి వాయిదాకు అనుకూలంగా మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ ట్వీట్ చేసి ఆశలు రేపారని.. ఇప్పుడింత గందరగోళం జరుగుతుంటే ఆయన మాత్రం ఫ్యామిలీతో కలిసి దుబాయ్‌లో ఇండియా%-%పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ చూస్తూ కూర్చున్నారని విరుచుకుపడ్డారు.



తమను ఇంత దగా చేసిన కూటమి సర్కారును ఊరికే వదిలి పెట్టం అని.. 'బాయ్‌కాట్ ఎమ్మెల్సీ ఎలక్షన్' కాదు.. 'ఎన్నికల్లో పాల్గొందాం.. కూటమికి గట్టిగా బుద్ధి చెబుదాం' నినాదంతో తమ సత్తా చాటుతామని శపథం చేశారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను ఏ విధంగా ముంచిందో కళ్లారా చూశామని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము కూడా తమ శక్తి ఏపాటిదో చూపిస్తామని లక్షలాది మంది గ్రాడ్యుయేట్స్ స్పష్టం చేస్తున్నారు. ఇంతటి గందరగోళం సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమని కోపంతో రగిలిపోయారు. 'పరీక్ష వాయిదా పడుతుందని సాక్షాత్తు విద్యా శాఖ మంత్రి ట్వీట్ చేసినప్పుడు నమ్మకుండా ఎలా ఉంటాం? పరీక్షపై సమీక్షిస్తున్నాం అంటూ ప్రభుత్వం గందరగోళం సృష్టించింది. శనివారం అర్ధరాత్రి అయోమయమే. ఎటూ పాలుపోని పరిస్థితి. టెన్షన్‌తో రాత్రంతా నిద్రపోలేదు. ఈ గందరగోళంలేకుండా ఉండివుంటే పరీక్ష ఇంకా బాగా రాసి ఉండేదాన్ని' అని తిరుపతికి చెందిన సౌజన్య ఆవేదన వ్యక్తం చేసింది 'రోస్టర్ విధానంలో తప్పులున్నాయని ప్రభుత్వంలోని పెద్దలు చెప్పినా, దీన్ని సవరించకుండా పరీక్ష నిర్వహించడమేంటి? రేపు న్యాయపరమైన చిక్కులతో పరీక్ష రద్దయితే.. మా కష్టమంతా వృథానే కదా? ఇంత గందరగోళం మధ్య పరీక్ష నిర్వహించడం దుర్మార్గం కాదా?' అని అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన హరి ఆగ్రహం వ్యక్తం చేశాడు.

# పాలకులే మారారు..పాలన కాదు



కైలాస్‌నగర్: రాష్ట్రంలో పాలకులు మాత్రమే మారారు.. పాలన తీరు ఏ మాత్రం మారలేదని కేంద్ర గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. అప్పులు, ఆర్థిక దోపిడీలో కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ ఇద్దరే అని విమర్శించారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆయన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన తీరుపై ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ మాటలు కోటలు దాటగా, కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి మాటలు సచివాలయ గేటు కూడా దాటడం లేదని ఎద్దేవా చేశారు. వందరోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీల్లో ఏ ఒక్కటీ అమలు కాకపోవడంతో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు. హామీలను ఎప్పటి వరకు అమలు చేస్తారనే కార్యాచరణ కూడా ప్రభుత్వం వద్ద లేదని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం మొండిహస్తంగా మారిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి తమ అసమర్థపాలనతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి, రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారం చేశారని ఆరోపించారు. 14 నెలల పాలనలోనే ఈ ప్రభుత్వం ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీల్లో 20 శాతం కూడా అమలు చేయని అసమర్థ సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీ పాలనపై బహిరంగచర్చకు రావాలని అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు.



# సొరంగంలో ఆశలు గల్లంతు!

(మొదటి పేజీ తరువాయి)

6 గంటల తర్వాత తిరిగి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా.. పరిస్థితి నిరాశాజనకంగా ఉందని పేర్కొన్నారు. సొరంగం లోపలి వరకు వెళ్లి బయటికి వచ్చినవారు తెలిపిన వివరాల ప్రకారం.. ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్ల లోపల పైకప్పు కూలిన చోట దాదాపు 200 మీటర్ల మేర మట్టి, బురద నీరు, శిథిలాలతో సొరంగం మూసుకుపోయింది. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 12 కిలోమీటర్ల వద్ద సైతం మోకాలి లోతు నీళ్లు ఉన్నాయి. కూలిన మట్టి, శిథిలాలను తొలగిస్తేగానీ గల్లంతైన కార్మికులను చేరుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటివరకు అలాంటి ప్రయత్నాలేమీ ప్రారంభం కాలేదు. సొరంగం లోపల పరిస్థితి భీతావహంగా ఉండటం, మళ్లీ పైకప్పు కూలవచ్చనే ఆందోళనల నేపథ్యంలో రెస్క్యూ కష్టసాధ్యంగా మారింది. దోమలపెంట వద్దనున్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఇన్‌లెట్ నుంచి ప్రమాద స్థలానికి చేరుకునేందుకు ఒక్క లోకో ట్రైన్ మాత్రమే ఆధారం. దాని ద్వారా 12.6 కిలోమీటర్ల దూరం వరకు మాత్రమే ప్రయాణించేందుకు వీలుంది. అక్కడి నుంచి కన్వేయర్ బెల్టు మీద లోపలికి చేరుకోవాల్సి వస్తోంది. సొరంగం కుప్పకూలిన ప్రాంతానికి 100 మీటర్ల సమీపం వరకే సహాయక బృందాలు వెళ్లగలిగాయి. శిథిలాలు కొట్టుకురావడంతో వాటిని తొలగించకుండా ముందుకు కదల్లేని పరిస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు పెరుగుతున్న నీటి ఊటను మోటార్ల సాయంతో తొలగిస్తున్నారు. నిమిషానికి 10 వేల లీటర్ల నీటిని ఎత్తిపోసే మోటార్లను వినియోగిస్తున్నారు. లోపలికి వెళ్లి బయటికి వచ్చిన రెస్క్యూ బృందాలతో 'సాక్షి' మాట్లాడింది. గల్లంతైన కార్మికుల మీద కాంక్రీట్ సెగ్మెంట్లు, మట్టి, శిథిలాలు పడి ఉండవచ్చని వారు పేర్కొన్నారు. లేదా వారు సొరంగం కూలిన ప్రాంతానికి ఆవలివైపు చిక్కుకుని ఉన్నా.. రెండు వైపులా మూతపడి ఉండటంతో ఆక్సిజన్ లభించడం కష్టమేనని భావిస్తున్నట్టు చెప్పారు. ఏదైనా అద్భుతం జరిగితేనే వారు ప్రాణాలతో ఉంటారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సొరంగం కూలిన ప్రాంతానికి 100 మీటర్ల సమీపం దాకా వెళ్లిన రెస్క్యూ సిబ్బంది.. కార్మికులను ఉద్దేశించి గట్టిగా అరుస్తూ పిలిచినా ఎలాంటి స్పందన రాలేదని అంటున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం%-%1 ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్ల లోపల శనివారం ఉదయం 8.30 గంటలకు పైకప్పు కూలిపడింది. ఆదివారం అర్ధరాత్రి సమయానికి 40 గంటల కీలక సమయం గడిచిపోయింది. దీనితో కార్మికుల క్షేమంపై ఆశలు సన్నగిల్లుతున్నాయి.

## పార్టీ సభ్యులు చర్చల్లో చురుగ్గా పాల్గొనాలి

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుతూ హుందాగా వ్యవహరిద్దామని చెప్పారు. చట్టసభల్లో మాట్లాడే భాష, వాడే పదాల విషయంలో సభ్యులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైసీపీ వాడిన దిగజారుడు భాష వద్దన్నారు. వైసీపీ సభ్యులు అసభ్య పదజాలంతో రెచ్చగొట్టినా సంయమనం పాటించాలన్నారు. భాష విషయంలో నాదెండ్ల మనోహర్, మండలి బుద్ధప్రసాద్, హరిప్రసాద్ మార్గనిర్దేశం చేయాలన్నారు. అసెంబ్లీలో ప్రతి నిమిషం ఎంతో విలువైందని, ప్రజలకు సంబంధించిన అంశాలను జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తాలని పవన్ సూచించారు. బడ్జెట్‌ను అధ్యయనం చేయాలన్నారు.

## మంత్రివర్గం సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

తెలపనుంది. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత సభను వాయిదా వేసే అవకాశం ఉంది. మార్చి 1, 2వ తేదీలు సెలవు రోజులు కావడంతో తిరిగి 3వ తేదీన సభ ప్రారంభం కానుంది.

ఈ సమావేశాలకు ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ కాంగ్రెస్ పార్టీ సభ్యులు హాజరవుతారనే సమాచారంతో ఆంక్షలు పెంచారు. భద్రత పేరుతో మంత్రులు, ఎమ్మెల్యేల ప్రవేశాలు, రాకపోకలకు సంబంధించి నిబంధనలను పెంచారు. అసెంబ్లీ, శాసన మండలికి వెళ్లేందుకు వేర్వేరు రంగులతో పాస్‌లు ఇచ్చారు. అధికారులు, మీడియా, విజిటర్లు, పోలీసులకు ప్రత్యేక పాస్‌లు జారీ చేశారు.

# దాయాదిపై విరాట్ విజయం

దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ దాదాపుగా సెమీఫైనల్ స్థానాన్ని ఖాయం చేసుకుంది. తొలి పోరులో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన రోహిత్ శర్మ బృందం ఇప్పుడు గ్రూప్ 'ఎ' రెండో మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ పాకిస్తాన్ జట్టుపై గెలిచింది. ఆదివారం జరిగిన పోరులో భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. సౌద్ షకీల్ (76 బంతుల్లో 62బీ 5 ఫోర్లు) అర్ధ సెంచరీ సాధించగా... కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ (77 బంతుల్లో 46బీ 3 ఫోర్లు), ఖుష్‌దిల్ షా (39 బంతుల్లో 38బీ 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్‌కు 3 వికెట్లు దక్కగా...హార్దిక్ పాండ్యా 2 కీలక వికెట్లు తీశాడు. అనంతరం భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లకు 244 పరుగులు చేసి విజయాన్నందుకుంది.

'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విరాట్ కోహ్లి (111 బంతుల్లో 100 నాటౌట్‌బీ 7 ఫోర్లు) సెంచరీ సాధించాడు. శుబ్‌మన్ గిల్ (52 బంతుల్లో 46బీ 7 ఫోర్లు), శ్రేయస్ అయ్యర్ (67 బంతుల్లో 56బీ 5 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచారు. కోహ్లి, అయ్యర్ మూడో వికెట్‌కు 114 పరుగులు జోడించారు. తమ ఆఖరి మ్యాచ్‌లో వచ్చే ఆదివారం న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది.




### షకీల్ అర్ధ సెంచరీ...

షమీ నియంత్రణ కోల్పోయి వేసిన తొలి ఓవర్‌తో పాక్ ఇన్నింగ్స్ మొదలైంది. ఈ ఓవర్లో అతను ఏకంగా 5 వైడ్‌లు వేయడంతో మొత్తం 11 బంతులతో ఓవర్ పూర్తి చేయాల్సి వచ్చింది! ఆ తర్వాత బాబర్ ఆజమ్ (26 బంతుల్లో 23బీ 5 ఫోర్లు) చక్కటి కవర్‌డ్రైవ్‌లతో పరుగులు రాబట్టాడు. అయితే బాబర్‌ను పాండ్యా వెనక్కి పంపించగా, అక్షర్ ఫీల్డింగ్‌కు ఇమామ్ ఉల్ హక్ (10) రనౌటయ్యాడు. ఈ దశలో రిజ్వాన్, షకీల్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే వీరిద్దరు మరీ నెమ్మదిగా ఆడటంతో పరుగుల వేగం మందగించింది. ఒకదశలో 32 బంతుల తర్వాత గానీ బౌండరీ రాలేదు. హార్దిక్ పాండ్యా చక్కటి స్పెల్ (6%-0-18-%1)తో పాక్‌ను కట్టి పడేసాడు. తొలి 10 ఓవర్లలో 52 పరుగులు చేసిన జట్టు తర్వాతి 10 ఓవర్లలో 27 పరుగులు మాత్రమే రాబట్టగలిగింది. ఆ తర్వాతా ఒక దశలో వరుసగా 53 బంతుల పాటు ఫోర్ రాలేదు! అనంతరం కాస్త ధాటిని పెంచిన షకీల్ 63 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అక్షర్ బౌలింగ్‌లో ముందుకొచ్చి షాట్ ఆడబోయే క్రమంలో రిజ్వాన్ బౌల్డ్ కావడంతో 104 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెర పడింది. మరో 14 పరుగుల వ్యవధిలో షకీల్, తాహిర్ (4) వెనుదిరగ్గా... ఆపై కుల్దీప్ వరుస బంతుల్లో 2 వికెట్లు తీసి దెబ్బ కొట్టాడు. చివర్లో ఖుష్‌దిల్ కాస్త వేగంగా ఆడటంతో పాక్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

### శతక భాగస్వామ్యం...

స్వల్ప లక్ష్యమే అయినా భారత్ తమ ఇన్నింగ్స్‌ను ధాటిగా ప్రారంభించింది. ఛేదనలో రోహిత్ శర్మ (15 బంతుల్లో 20బీ 3 ఫోర్లు, 1 సిక్స్), గిల్ చకచకా పరుగులు రాబట్టారు. అయితే షాహీన్ అఫ్రిది అద్భుత బంతితో రోహిత్‌ను క్లీన్‌'బౌల్డ్ చేయడంతో జట్టు తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత అఫ్రిది వరుస రెండు ఓవర్లలో కలిపి 5 ఫోర్లు బాదిన గిల్ జోరు ప్రదర్శించాడు. మరోవైపు కోహ్లి కూడా తనదైన శైలిలో చక్కటి షాట్లతో ఆధిక్యం ప్రదర్శించాడు. కోహ్లితో రెండో వికెట్‌కు 69 పరుగులు జోడించిన తర్వాత గిల్ వెనుదిరిగాడు. ఈ దశలో కోహ్లి, అయ్యర్ పార్ట్‌నర్‌షిప్ జట్టును గెలుపు దిశగా తీసుకెళ్లింది.

3

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రకాశం - బాపట్ల

సోమవారం 24 -2-2025





# అంగరంగ వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

**జైశ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన వేచలం గ్రామం**

**వందలాదిగా తరలివచ్చిన భక్తులు**

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు దంపతులు**



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని వేచలం గ్రామంలో నూతన రామాలయ విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవపేతంగా జరిగింది. ప్రధాన అర్చకులు పాకల కామేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాలు మధ్య కనివిని ఎరగని రీతిలో 43 అడుగుల ఏకశిలా ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించిన అనంతరం రామాలయంలో వినాయక సహిత సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి వారి విగ్రహాలను ప్రతిష్టించారు.శ్రీ రామనామ స్మరణతో మారుమోగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దంపతులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండారు మాట్లాడుతూ వేచలం రామాలయానికి నిత్యం ధూప దీప నైవేద్యాలతో పాటు ఆలయ అర్చకుల జీతాలు ప్రభుత్వం నుంచి వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆలయ అభివృద్ధికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్యేలు బూడి ముత్యాల నాయుడు, కరణం ధర్మశ్రీ, గవిరెడ్డి రామానాయుడు, జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీలు కిలపర్తి భాస్కరరావు, పోతల రమణమ్మ, రెడ్డి జగన్మోహన్, సర్పంచ్ నాగిరెడ్డి శెటార్ నాయుడు, ఎంపీటీసీ లక్ష్మి బలరాం, రెడ్డి శ్రీను, వేచలపు కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు గోర్రుపోటు రామూర్తి నాయుడు, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, కొమర బాబురావులతో పాటు వివిధ గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రామాలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# తండేల్ సినిమా బెనిఫిట్ షో లు అనుమతులు లేకుండా ప్రదర్శన

**విద్యా సంస్థలకు టికెట్లు విక్రయం... థియేటర్ వద్ద విద్యార్థుల తొక్కిసలాట**

**కనిగిరి ఆర్డిఓ కు స్థానికుల ఫిర్యాదు- తహసిల్దార్ పరిశీలన**

**బెనిఫిట్ షోలు నిలిపివేత -సినిమా థియేటర్ మరియు విద్యా సంస్థల పై చర్యలకు ఆదేశం**








అస్త్రం న్యూస్, కనిగిరి: కనిగిరి పట్టణంలో ని శ్రీనివాస మహల్ లో తండెల్ సినిమాకు సంబంధించి అనుమతులు లేకుండా బెనిఫిట్ షోలను ఆదివారం నిర్వాహకులు ప్రదర్శించారు. కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు అధిక మొత్తంలో సినిమా టికెట్లను విక్రయించారు. అందుకు తగ్గట్లు ఏర్పాటు చేయకుండా ఆదాయం పరమావధిగా సినిమా బెనిఫిట్ షోలు ప్రదర్శించడం జరుగుతుంది. ఒక బెనిఫిట్ షో జరుగుతుండగా మరొక షో కోసం విద్యార్థులు భారీ సంఖ్యలో థియేటర్ వద్దకు చేరుకున్నారు. దీంతో గేట్లు మూసి ఉండడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ పరిస్థితిని స్థానిక ప్రజలు ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, తహసిల్దార్ ఏవి రవిశంకర్ ల దృష్టికి తీసుకువెళ్లారు. కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు తహసీల్దార్ ఎ. వి. రవిశంకర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ లు సినిమా థియేటర్ వద్దకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. సినిమా ప్రదర్శనదారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా బెనిఫిట్ షో లను ఎలా వేస్తారని చిన్నారుల ప్రాణాలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారిని ప్రశ్నించారు. బెనిఫిట్ షో లను వెంటనే నిలిపివేయాలని లేకపోతే థియేటర్ ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జరుగుతున్న షోలో ఏ సీలు వేయకపోవడంతో చిన్నారులు ఉక్కిరిబిక్కిరి అవుతుండటంతో గమనించిన తహసిల్దార్ రవిశంకర్ వెంటనే ఆదేశించారు. నిలిచిపోయిన షోలకు విక్రయించిన టికెట్లకు సంబంధించి విద్యార్థులకు రీపేమెంట్ చేయాలని వారికి ఆదేశించారు. సినిమా హాల్ కు సంబంధించి డాక్యుమెంట్స్ ను తీసుకొని తహసీల్దార్ కార్యాలయానికి రావాలని ఆదేశించారు. ఆర్డిఓ ఆదేశాల మేరకు తొక్కిసలాటకు కారణమైన సినిమా ప్రదర్శన దారులు, విద్యాసంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ ఏ వి రవిశంకర్ తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు తమ కార్యాలయాల్లోనే విధులలో నిమగ్నం అవడం తో పాటు కొంత సమయం ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులను సైతం గుర్తించి చర్యలు చేపట్టాలని ప్రజలు, మేధావులు అధికారులను కోరుతున్నారు.

# కనిగిరి మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీ ఈ వో

**రికార్డులు పరిశీలన -అనుమతులు లేకుండా విధులకు డుమ్మా కొడుతున్న ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం**

**మధ్యాహ్న భోజనం బాగుండడం లేదని జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన మోడల్ స్కూల్ విద్యార్థులు**

**పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను డీఈఓ కు వివరించిన ఎస్ఎంసి కమిటీ**







**అస్త్రం న్యూస్, కనిగిరి :** కనిగిరి ఏ పీ మోడల్ స్కూల్ ను ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఛాంబర్ లోని రికార్డులను ఆయన పరిశీలించారు. సిబ్బంది హాజరును సైతం పరిశీలించారు. ప్రిన్సిపల్ అనుమతులు లేకుండా విధులకు డుమ్మా కొడుతున్నట్లు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను డీఈవో దృష్టికి ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పి మోహన్, మాజీ చైర్మన్ జి. బాల చెన్నారావు లు వినతి పత్రం ద్వారా విషయాన్ని తీసుకువచ్చారు. డిసెంబర్ నెలలో నూతన ప్రిన్సిపాల్ గా నియమితులైన పద్మావతి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని అడిగితే సమావేశాలకు వెళ్తున్నానని చెబుతున్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ తమ విధులకు సక్రమంగా రాకపోవడంతో నాన్ టీచింగ్ స్టాఫ్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డీఈవోకు తెలిపారు. ఇంటర్, పదవ తరగతి విద్యార్థులు ఇప్పటికీ మూడు దఫాలుగా పోట్లాడుకోవడం జరిగిందని ఒక విద్యార్థికి చేయి కూడా విరగడం జరిగిందని అధికారికి వివరించారు. వరుసగా జరుగుతున్న ఈ పరిణామాలను ఆయన దృష్టికి రావడం జరిగింది. అలాగే గత కొద్దిరోజుల క్రితం ఎనిమిదో తరగతి బాలిక వాటర్ బాటిల్ లో కొద్ది రోజల క్రితం పురుష విద్యార్థులు యూరిన్ పోసారని క్రమశిక్షణ ఆదర్శ పాఠశాలలో లోపించిందని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వాహకులు సక్రమంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించడం లేదని విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. డి.ఇ.ఓ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగాలేదని డీఈఓ కు విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనటం చూసి డీఈవో మండిపడ్డారు. వసతి గృహంలో భోజన వసతి మెనూ ఎందుకు ఈరోజు అమలు చేయలేదని వార్డెన్, కుకింగ్ వారిని ప్రశ్నించడం జరిగింది . చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలను అలంకరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రిన్సిపల్ విధులు నిర్వహణలో అలసత్వంపై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఒంగోలు, మార్కాపురం డివిజన్ల డిప్యూటీ డిఈఓ లు ఏ చంద్రమౌళేశ్వర్, ఆర్ శామ్యూల్ జాన్, మండల విద్యాశాఖ అధికారులు నారాయణరెడ్డి, జి. సంజీవ్, డి రామిరెడ్డి,, రంగయ్య, ఆర్ శ్రీనివాసులు, బి నరసింహారావు, ఆర్ కొండారెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
సోమవారం 24 -2-2025



# తండ్రికితగ్గ తనయుడు, అంతకుమించి ఎదగాలి..

### కృష్ణ చైతన్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్....

తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్న కృష్ణ చైతన్య,ఆయన తండ్రి అన్నా రాంబాబు కంటే మరింత ఎదగాలని వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆకాంక్షించారు. అన్న కృష్ణ చైతన్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తండ్రికి చేదుదు వాదోడుగా ఉన్న అన్నా కృష్ణ చైతన్య అన్నా రాంబాబు కి తగ్గ తనయుడుగా పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు.కిట్స్ విద్యాసంస్థల నిర్వహణలోనూ, రాజకీయాలలోనూ తన సత్తాను అన్నా ప్రదర్శించారని పేర్కొన్నారు.మునుముందు అన్నా రాంబాబు కంటే మరింత ఉన్నత స్థానం కృష్ణ చైతన్య అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు.రాజకీయాలలో కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నా చైతన్య గురించి ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అన్నా రాంబాబు వెంట పార్టీ నేతలు కార్యకర్తలు ఎలా అండగా ఉన్నారో అన్నా కృష్ణ చైతన్య కి కూడా అలాంటి సహకారమే అందుతుందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్,పంభి వెంకట్ రెడ్డి,కరిముల్లా తదితరులు పాల్గొన్నారు....

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్

## కార్యక్రమానికి హాజరైన డాక్టర్ ఏలూరి....




భారత ప్రధాని నరేంద్ర మోడీ సేవా స్ఫూర్తితో హైదరాబాదులోని రసూల్పురాలో లీ ఫార్మా లిమిటెడ్ సహకారంతో క్రియా సంఘ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఆదివారం న నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథులు గా ఎస్ఆర్సి లేబరటిస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రరెడ్డి హాజరై,లీ ఫార్మా లిమిటెడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి మాట్లాడటం సంతోషంగా ఉందని తెలిపారు.లీ ఫార్మా లిమిటెడ్ వారి సహకారంతో మహాశివరాత్రి సందర్భంగా ఇప్పటికే శ్రీశైలం నడకదారిన వెళ్లే భక్తులకు ఉచితంగా ఔషధాల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమానికి లీ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట రెడ్డి,రిటైర్డ్ డిజి హూడా,పారిశ్రామికవేత్త సివి రావు,ప్రముఖ వైద్యులు డాక్టర్ సి ఎల్ వెంకటరావు,కే ఎస్ ఏస్ జనరల్ సెక్రెటరీ నయీమ్ పాషా తదితరులు హాజరయ్యారు.....

## స్థూల భారతం.. మందుల మార్గం!

### దేశంలో పెరిగిపోతున్న స్థూలకాయులు..

### యాంటీ-ఒబేసిటీ ఔషధాలకు డిమాండ్

### 290% నాలుగేళ్ల వ్యవధిలోనే అమ్మకాల్లో వృద్ధి



జీవన శైలిలో మార్పులు, శరీరానికి వ్యాయామం లేకపోవడం, జంక్ ఫుడ్ వినియోగం పెరగడంతో.. మన దేశంలో స్థూలకాయుల సంఖ్య ఏటేటా మరింతగా పెరిగిపోతోంది. 'నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (ఎన్ఎఫ్హెచ్ఎస్)'2022 ప్రకారం ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. దాదాపు 8 కోట్ల మంది ఇప్పటికే స్థూలకాయుల కేటగిరీలోకి చేరగా.. మరో 3 కోట్ల మంది వయోజనులు పొట్ట చుట్టూ అధిక కొవ్వు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్టు అంచనా. ఒబేసిటీ అత్యధికంగా ఉన్న టాప్%-%10 దేశాల జాబితాలోకి భారత్ కూడా చేరిపోయింది. దీంతో అంతర్జాతీయ ఫార్మా దిగ్గజాలు కూడా మన దేశం వైపు చూస్తున్నాయి. ఇప్పటికే బరువు తగ్గించే పలు రకాల మందులు మార్కెట్లో ఉండగా.. మరికొన్ని ఔషధాలు మన మార్కెట్లోకి రానున్నాయి.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా

### ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి అస్త్రం ప్రతినిధి:** ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.కనిగిరి నియోజకవర్గంలో రామతీర్థం పైప్ లైన్ ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు సరఫరా చేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో పైప్ లైన్ లో ఉన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించారు.ఫ్లోరోసిస్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు త్రాగునీరు ప్రధానమైన అంశమన్నారు.రామతీర్థం రిజర్వాయర్ నుంచి కనిగిరికి సరఫరా అయ్యే పైప్ లైన్ లో మరమ్మతులకు గురి అయిన పైపులను మార్చడమే కాకుండా, మొత్తం పైప్ లైన్ను డి ఐ పైప్ లైన్ గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సాగర్ నీటిని సమృద్ధిగా సరఫరా చేయడంతో పాటు ఫ్లోరైడ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ఇది ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ అధికంగా ఉన్న గ్రామాలను పునుగోడు నీటి సరఫరా కేంద్రాన్ని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సందర్శించారు.దిరిసవంచ, కమ్మవారిపల్లి, పునుగోడు ఎస్టీ కాలనీ, గ్రామాలలో నీటి నమూనాలను సేకరించి, ఫ్లోరైడ్ స్థాయిలను అంచనా వేసి గ్రౌండ్ రిపోర్ట్ తయారు చేశారు. ఈ గ్రామాల్లో ఫ్లోరైడ్ లెవెల్స్ 4.9, 3.3, 5.7 పిపి ఎమ్ గాఉన్నట్లుగా గుర్తించారు.ఈ నివేదికను ఉన్నతాధికారులకుఅందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్. ఈ. డి.బాల శంకరరావు, ఈ.ఈ. ఎమ్. సురేష్ బాబు, డిఈఈ వి.విశ్వనాథరెడ్డి, ఏఈఈ ఎమ్. శ్రీకాంత్, నీటి నాణ్యత తనిఖీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మల్లన్నకు పొందూరు పాగా

### మహాశివరాత్రి ఉత్సవాల్లో అతివిశిష్టమైనది పాగా అలంకరణ

### దాని వస్త్ర తయారీభాగ్యం కొన్ని నేతకారుల కుటుంబాలదే

### ఏళ్ల నుంచి కొనసాగుతున్న సంప్రదాయం

### శ్రీకాకుళం జిల్లా నుంచి వస్త్రాల సమర్పణ

### నియమ నిష్టలతో సిద్ధం చేసిన చేనేత కార్మికులు

### శ్రీశైలానికి బయల్దేరిన పవిత్ర వస్త్రాలు

మహా శివరాత్రి వస్తోందంటే చాలు ఆ గ్రామాల్లో ఒకటే సందడి. దాదాపు ఒకటిన్నర నెలల ముందే అక్కడి చేనేత కార్మికులందరూ మిగతా అన్ని కార్యక్రమాలు పక్కనపెట్టేసి ఒకే ఒక్క కార్యక్రమంపై దృష్టి పెడతారు. అదే శ్రీశైల మల్లన్న స్వామికి సమర్పించేందుకు ప్రత్యేక వస్త్రం తయారీ. నేత పని పూర్తయిన తరువాత ప్రత్యేక పూజలు ఊరేగింపులు నిర్వహించి ప్రత్యేక వస్త్రాన్ని శ్రీశైలానికి తీసుకువెళతారు. ఈ పుణ్యక్రతువు పూర్తయింది. ప్రత్యేక వస్త్రం శ్రీశైలానికి బయల్దేరింది. పరమ పవిత్రమైన శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామికి శివరాత్రికి సిక్కోలు.. తలపాగాలు, ఇతర వస్త్రాలు పంపనుంది. ఎన్నో ఏళ్లుగా ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా తలపాగా వస్త్రాలు పంపించేందుకు పొందూరుతో పాటు జిల్లా నుంచి పలు ఊళ్లు సిద్ధమయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలో పొందూరు, బూర్జ, ఆమదాలవలస, ఉప్పెనవలస, లావేరు గ్రామాల నుంచి వస్త్రాలను శివరాత్రికి మల్లికార్జున స్వామికి సమర్పించనున్నారు. ఈ ఏడాది స్థానిక చేనేతవాడకు చెందిన బనిశెట్టి శ్రీనివాసరావు పొందూరు నుంచి తలపాగాను సమర్పించనున్నారు. చేనేత, జౌళి శాఖ ద్వారా బనిశెట్టి శ్రీనివాసరావు తలపాగా వస్త్రాలను శ్రీశైలం మల్లన్నకు సమర్పించడానికి దరఖాస్తులు చేసుకున్నారు. బనిశెట్టి ఆంజనేయులు మూడు తలపాగా వస్త్రాలను గుడివాడ, ఒంగోలు, వెంకటగిరి వాళ్లకు నేశారు. శివయ్యకు తలపాగా, అమ్మవారికి చీర, శనగల బసవన్న, వినాయకుడికి పంచె, నవనందులను, గాలి గోపురాన్ని అలంకరించేందుకు వస్త్రాలను నేశారు.

చరిత్ర సృష్టించిన ముఖలింగం..



వాంద్రంగి వీధికి చెందిన ఆకాశం ముఖులింగం 33 సార్లు శ్రీశైలం వెళ్లి మల్లన్నకు వస్త్రాలను సమర్పించి చరిత్ర సృష్టించారు.

లావేటి వీధికి చెందిన బూడిద చిన్నారావు 21 సార్లు స్వామికి వస్త్రాలను సమర్పించారు.

వస్త్రాలను తీసుకొచ్చే పొందూరు కార్మికులకు వసతి, భోజన సదుపాయాలను, ఇతర సౌకర్యాలను కల్పిస్తారు.

**ఊరేగింపు**

ఆమదాలవలస రూరల్: మందరాడ గ్రామానికి చెందిన దేవాంగులు నేసిన శ్రీశైల మల్లన్న తలపాగాను శ్రీనివాసాచార్యులపేట గ్రామ పురవీధుల్లో ఊరేగించి శివాలయం ప్రాంగణంలో ఉంచారు. మహా శివరాత్రి నాడు శ్రీశైల శిఖరానికి ఈ పాగా చుడతామని నేత కార్మికులు తెలిపారు. ముందుగా గ్రామాల్లో తలపాగాను ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు చేస్తూ శ్రీశైలం మల్లన్న సన్నిధికి చేరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి గౌరీపతి, కె.ప్రసాద్‌రావు, కె.తవుడుబాబు, జి.పకీర్ తదితరులు పాల్గొన్నారు.